www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 24 ఫిబ్రవరి 2024
5
చిత్తూరు

రైతులను విస్మరిస్తే బీజేపీ పతనం తథ్యం

కార్మిక సంఘ నేతల ధర్నా

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఢిల్లీలో రైతులకు జరిగిన సంఘటనపై సంఘీభావంగా చిత్తూరులో గాంధీ విగ్రహం వద్ద ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఢిల్లీ మహానగరంలో ఢిల్లీ, పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో రైతు సంఘాలు ఆందోళన చేస్తున్న రైతులను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమాన్ని అణిచివేయడానికి పోరాటానికి వస్తున్న తరలివస్తున్న రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు, సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కే.సురేంద్రన్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రమాదేవిలు తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 145కోట్ల మంది ప్రజలకు అన్నం పెడుతున్న రైతులను మోడీ ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాల్ని ఆహ్వానించి వారి సమస్యలను తెలుసుకొని చర్చించి పరిష్కరించకపోగా మోడీ ప్రభుత్వం రైతుల ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి రైతుల పట్ల కక్షపెంచుకొని పోరాటం చేస్తున్న రైతులపై ఢిల్లీ పోలీసులను ఉసగలిపి లాటి చార్జ్ చేయడం, బాష్పవాయు గోళం ప్రయోగించడం రబ్బర్ బుల్లెట్లును ఉపయోగించి 21 సం:రాల శుభ కరణ్ సింగ్ ప్రాణానికి కారకులైనరని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన సంఘటనలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా బ్లాక్ డేను నిర్వహించాలని పిలుపులో భాగంగా చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం రైతు సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలని ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు మణి, గోపినాథ్, చంద్రయ్య, రఘు, గజేంద్రబాబు, జయశంకర్, ఈశ్వర, వినోద్, పరదేశి, బుల్లెమ్మ, కస్తూరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగర బడ్జెట్ కొండంత.. విదల్చండి కాస్తంత

- కనీస వసతులు కల్పించడంలో వైఫల్యం
- హామీలిచ్చిన పనులు అటకెక్కాయి..
- తరచూ ఫాగింగ్.. వట్టిమాటేనంటున్న ప్రజలు
- మూలన చేరిన చెత్త సేకరణ వాహనాలు
- పన్నుల భారమే తప్ప.. ప్రయోజనం శూన్యం అంటున్న నగర వాసులు
- బడ్జెట్‌లో ప్రకటించిన దానికి క్షేత్ర స్థాయిలో ఖర్చుకూ పొంతన లేదని విమర్శలు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక బడ్జెట్ అంచనా రూ.274.93కోట్లు. అటు బడ్జెట్ రూపొందించారో లేదో.. ఇటు వెనువెంటనే సమావేశం ఆపై కౌన్సిల్ ఆమోదం.. అలా జరిగిపోయాయంతే.. 2024-25ఏడాధికి సంబంధించి ఆర్భాటంగా అంచనా బడ్జెట్‌ను పాలక వర్గం ప్రకటించేసింది. అంతవరకూ బాగానే ఉన్నా.. పన్నులు కడుతున్న ప్రజల విమర్శలు మాత్రం నగరాన్ని చుట్టొచ్చేస్తున్నాయి. ప్రకటిస్తున్న బడ్జెట్‌కు.. క్షేత్ర స్థాయిలో అమలవుతున్న దానికి అసలు పొంతనే ఉండట్లేదనే ఆరోపణలు గుప్పిస్తున్నాయి. నగరంలో మినుకుమినుకు మని అప్పుడప్పుడూ వెలుగుతున్న విద్యుత్ బల్బులు, మూలకు చేరిన చెత్తసేకరణ వాహనాలు, కానరాని దోమల నివారణ చర్యలు, చేపడతామన్న అభివృద్ధి పనులు, సామాన్యుడిని దరిచేరని మౌలిక సదుపాయాలు ఆ విమర్శకుల మాటలకు ఊతం మిస్తున్నాయి.

భారీ అంకెలతో బడ్జెట్ రూపకల్పన:

2024ఏడాధికి సంబంధించి చిత్తూరు నగరపాలక సంస్థ బడ్జెట్ అంచనా రూ.274కోట్లుగా అధికారులు నగర మేయర్ అధ్యక్షతన రూపొందించి ప్రకటించారు. ఆ మేరకు కౌన్సిల్ ఆమోదించింది. సాధారణ సాధారణ, మూలధన జమల ద్వారా రూ.274,93,45,236.00 వస్తుండగా, రూ. 265,36,67,946.00 సాధారణ మూలధనం వ్యయంగా అంచనా వేశారు.

పన్నుల మోత.. అభివృద్ధి ఏదీ చేత..

ఆస్తి, చెత్త, లైబ్రరీ పన్ను అంటూ సామాన్యులకు పన్నువాతే తప్ప అధికార వర్గం చేతల్లో అభివృద్ధి కానరావడం లేదని నగర వాసులు ఆరోపిస్తున్నారు. నగరంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో వైఫల్యం కనిపిస్తోందని చిత్తూరు స్మార్ట్‌సిటీ డెవలెప్మెంట్ సొసైటీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రకటనల్లో భారీ అంకెలు ఉన్నా.. క్షేత్ర స్థాయిలో ఆ మేరకు అభివృద్ధి, సౌకర్యాలు కానరావడం లేదనే వాదనలు ఉన్నాయి.

ప్రధాన సమస్యలపై ఆరోపణలివే..

- మురికివాడల అభివృద్ధి కోసం చేపట్టిన పనుల వివరాలను చూపడం లేదు.
- వీధిలైట్లు, తాగునీరు, డ్రైనేజి, సిసి రోడ్ల నిర్మాణం జరగట్లేదు.
- మినుగురు పురుగా వెలుతురునిచ్చే ఎల్‌ఈడి బల్బ్‌ల స్థానంలో కొత్త లైట్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించాన కార్యరూపం దాల్చలేదు.
- రోడ్ల విస్తరణకు నోచుకొక కట్టమంచి-రెడ్డిగుంట రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తెలెత్తున్నాయి.
- గత ప్రభుత్వం పాతబస్ట్ స్టాండ్‌లో రూ.33 కోట్లుతో నిర్మిస్తానన్న షాఫింగ్ కాంప్లెక్స్ అటకెక్కింది.
- మూడు రోజులకో మారు దోమల నివారణ కోసం ఫాగింగ్ చేస్తున్నామని ప్రతిస్తున్నా క్షేత్రస్థాయిలో ఎక్కడా జరగడం లేదు.
- ఏడాధికోసారి చెల్లించే నీటి పన్ను ప్రతి నెలా చెల్లించాలంటూ వార్డు కార్యదర్శుల వత్తిడిపై మండిపాటు. ఆ విషయంగా అధికార పార్టీ కార్పొరేటర్‌లు సమావేశం దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోకపోవడం.
- చెత్త సేకరణ పన్నుల విషయంలో కూడా ఇదే తరహాలో వ్యవహరిస్తున్నారంటూ వార్డు వాలంటీర్లపై అధికార పార్టీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం.

ఆగిన చెత్త సేకరణ బండ్లు

నగర పాలక సంస్థ పరిధిలోని 50డివిజన్లలో చెత్త సేకరణ కోసం అమృత్ పథకం క్రింద ఇంటింటా తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించేందుకు ఆటో రిక్షాలను ఏర్పాటు చేశారు. ఇందు కోసం ప్రజల నుండి చెత్త పన్ను రూపంలో కళ్యాణ మండపాలు, షాపింగ్‌మాల్, సినిమా థియేటర్లు, మధ్యతరగతి కుటుంబాలు, మురికివాడల్లో నగదు వసూలు చేస్తోంది. నగర పాలక సంస్థ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటింటికీ చెత్తసేకరణ బండి వెళ్ళి ఏ రోజుకా రోజు చెత్తను సేకరించాల్సి ఉంటుంది. ప్రజల నుండీ చెత్త సేకరణ పేరుతో వసూలు చేస్తున్న పన్నుల నుండీ డీజిల్, సిబ్బంది జీతాలు చెల్లించాలి. అయితే ప్రజల నుండీ పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ ఆశించిన పన్నులు వసూలు కావడం లేదంటూ చెత్తసేకరణ వాహనాలను నడపడం ఆపేశారు. దీంతో ఒప్పంద పారిశుధ్య కార్మికులు ఇంటింటికీ వెళ్ళి చెత్తను సేకరించి ఓ చోటకు చేర్చడం అదనపు భారంగా మారింది. ఈ ఏడాది నగర పాలక సంస్థ బడ్జెట్ రూ.274.93 కోట్లు మురికివాడల అభివృద్ధి మౌళిక వసతుల కల్పన, నీటి సరఫరా, సిసి రోడ్ల నిర్మానం, డ్రైనేజి వ్యవస్థ, దోమల నివారణ, వీధిలైట్ల మార్పు కోసం ఖర్చు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియ ఆపాలి

- ఉద్యోగ సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియ నిలుపుదల చేయాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శుక్రవారం స్థానిక ఎన్‌జీవో హోం నందు ఉద్యోగ సంఘాలు నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఏపి ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవులు, కార్యదర్శి రఘులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ జీఓ సంఖ్య.1 తేదీ8-02-2024 సంబంధించి పలు లోపాలు ఉన్నాయన్నారు. ప్రతి సచివాలయంలో 11పోస్టులు మంజూరు చేసి, ప్రతి పోస్టుకు ప్రత్యేకంగా వేరు జాబ్ చార్ట్ జారీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు ఖాళీ ఉన్న పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయకుండా వాటిలో కొన్ని పోస్టులను వేరొక సచివాలయానికి సర్దుబాటు ద్వారా బదిలీ చేయడం తప్పుడు విధానం అన్నారు. ఈ విధానం వల్ల ఒక్కో సచివాలయంలో ఒక్కో విధమైన పరిపాలనా విధానం అమలు చేసినట్లు అవుతుందన్నారు. అంతేకాక, ఎన్నికల వేళ ఉద్యోగుల నెత్తిన బలవంతపు బదిలీలను రుద్దడం తగదన్నారు. బదిలీలు కోరుకుంటున్న సచివాలయ ఉద్యోగులకు బదిలీలు కల్పించి జీఓ నెంబర్1ను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, జిల్లాసెక్రటరీ రవీంద్రబాబు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ జోతేశ్వర, సంఘ నాయకులు శౌర్యతేజ, మునెప్పా, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

- పటిష్ట బందోబస్తు నిర్వహించాలి
- పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలి
- అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: కుప్పం నియోజకవర్గానికి విచ్చేస్తున్న సీఎం పర్యటనను సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ అధికారులను ఆదేశించారు. 26న రామకుప్పం, శాంతిపురం మండలాల్లో పర్యటిస్తారని కావల్సిన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. శుక్రవారం సీఎం పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ఎస్పీ జాషువా, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు, సదుపాయాలు, బందోబస్తు, ట్రాఫిక్, బారికేడ్ల నిర్వహణ, గ్యాలరీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

సీఎం సభా ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-శాంతిపురం: సీఎం వైఎస్ జగన్ కుప్పం నియోజకవర్గ పర్యటనకు ఈ నెల 26న రానున్నారు. కాగా శుక్రవారం సభా ఏర్పాట్లును జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్ పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సెంథిల్‌కుమార్, మురుగేష్, శ్యామరాజు, పెద్దన్న, వీరభద్ర, శ్రీరాములు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పర్యటనకు సంబంధించి వైద్యాధికారులు శుక్రవారం శాంతిపురం మండల సచివాలయ కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు.

పకడ్బందీగా గ్రూప్-2 నిర్వహణ: డీఆర్‌వో

డీఆర్‌వో పుల్లయ్య

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లాలోని 20కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు ఈ నెల 25న నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏపీపీఎస్సీ పరీక్షలకు సంబంధించి అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో 20కేంద్రాల్లో 9411మంది అభ్యర్థులు 386పరీక్ష హాల్లో పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ఆబ్జెక్టివ్ టైప్‌లో నిర్వహించే పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు చెప్పారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్ర ంలోకి ఉ.9:30గంటల నుంచి ఉ.10:15 నిమిషాల వరకు అనుమతించబడతారని, ఉ. 10.15 గం.ల తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడరని, పరీక్షా కేంద్రంలోకి హాల్‌టికెట్, బాల్‌పెన్ మినహా ఎటువంటి వస్తువులు అనుమతించరని తెలి పారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించి 144సెక్షన్ అమ ల్లో ఉండేటట్లు చూడాలని తహశీల్దార్‌లను ఆదేశించారు. కార్యక్రమానికి డ్వామా పిడి రాజశేఖర్, ఏపీపీఎస్సీ అధికారులు రఘునాథ్, ఆంజనేయులు, సూపరింటెంట్ గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు: ఏపిపిఎస్సి మెంబర్

ఏపిపిఎస్సి పరీక్షల కొరకు జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఏపిపిఎస్సి మెంబర్ డాక్టర్ జివి.సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏపిపిఎస్ఈ గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను ఏపిపిఎస్సి మెంబర్ వివరిస్తూ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షా హాలులోనికి ఉ.9.30 గం. నుండి ఉ.10.15 లోపు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్రిమినల్ కేసులు బుక్ చేయడం జరుగుతుందని తెలిపారు.

విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి:డీఈఓ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్, ఐరాల: విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు అన్నారు. శుక్రవారం ఐరాల మండలం కానిపాకం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఇఓ ఉపాధ్యా యులతో మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాలలో విద్యా ప్రమాణాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారి ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఒ ఉపేంద్రబాబు, పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖరనాయుడు, యుటిఎఫ్ అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు, సురేంద్రబాబు, నరేష్‌బాబు, సురేష్‌బాబు పాల్గొన్నారు.

జిల్లా సమాఖ్య ఆదర్శంగా నిలవాలి: పీడీ తులసి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లా సమాఖ్య రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరుజిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుకన్య అధ్యక్షతన జిల్లా సమాఖ్య సర్వసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ సభ్యులు భిన్నమైన జీవనోపాదిని ఎంచుకుని ఎక్కువ ఆదాయం పొందే విధంగా కషి చేయాలన్నారు. తద్వారా మండల సమాఖ్యలు జిల్లా సమాఖ్య ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తగిన వ్యాపారాలను ఎంచుకుంటే జీవనోపాదులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత టెక్నాలజీ కనుగుణంగా ఆలోచన విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీంతో మంచి గుర్తింపు రావడంతో పాటు వ్యాపార లావాదేవీలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. చిత్తూరు జిల్లా రెండు రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న నేపథ్యంలో మంచి వ్యాపార కార్యక్రమాలను ఎన్నుకుంటే అధిక లాభాలు పొందే అవకాశం ఉందని ఈ దిశగా అందరు ఆలోచించాలన్నారు. ముఖ్యంగా జిల్లా సమాఖ్య లో ఎన్ని రోజులు పనిచేశామా అన్నది కాదు ఎంత బాగా చేసామన్నది ముఖ్యమని చెప్పారు. జిల్లా సమాఖ్యలో నిర్ణయాలు చారిత్రాత్మకంగా ఉండాలన్నారు. స్వయం సహాయక సంఘాలు ఆదాయం పెంచుకునే విధంగా కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో సంఘాల ఆధ్వర్యంలో బిఎంసిలు నడుస్తున్నాయని వీటి ద్వారా మరింత ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా సమాఖ్య రాష్ట్రానికే ఆదర్శం కావాలని తెలిపారు. గతంలో ఉన్నతి ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలతో ఆటోలను పంపిణీ చేయడం జరిగిందని, ఇదే తరహాలో చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవకాశం కల్పించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం రూపొందించిన యాప్‌లపై సభ్యులు సంపూర్ణ అవగాహన కలిగి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను చైతన్య పరచాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో కీలకమని దీని దష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్, రవి, రైతు సాధికార సంస్థ డిపిఎం వాసు, ఏపీఎంలు వల్లి, సూరి, అనురాధ, మధు, అరుణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఏ పిడి తులసి

విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు

- దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

విచారణ చేపడుతున్న ఎంఈవోలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: విద్యార్థిని పట్ట అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై గ్రామ యువత చితకబాదారు. వివరాల్లోకి వెలితే.. పాలసముద్రం మండలం కృష్ణజిమ్మాపురం పంచాయతీ ఎస్ఆర్ఆర్ కండ్రిగ జెడ్పీ పాఠశాలలో విద్యార్థినీలతో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న శంకర్ అసభ్యకరంగా ప్రవర్తించి చెప్పకూడని చోట తాకుతూ ఇబ్బందులకు గురి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. అయితే విద్యార్థినీలపై ప్రవర్తిస్తూ వెకిలి చేష్టలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఈ సంఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు శుక్రవారం డిఇఓ చంద్రశేఖర్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో డీఈఓ స్పందించి విచారణకు గంగాధర్‌నెల్లూరు మండలంకు చెందిన ఎంఈఓ గుణశేఖర్‌రెడ్డిని, పాలసముద్రం మండలం ఎంఈఓ2 గిరిజను విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరడంతో శుక్రవారం ఉపాధ్యాయులతో, విద్యార్థులతో, విద్యార్థి తల్లిదండ్రులతో ఎంఈవోలు విచారణ జరిపారు. విచారణలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు వెకిలి చేష్టలను విద్యార్థినీలు బయటపెట్టారు. దీంతో విద్యార్థినీల తల్లిదండ్రులు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శంకర్ దేహశుద్ధి చేశారు. ఉన్నతాధికారులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తూ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని, హెచ్‌ఎం మనోహర్‌నాయుడుని, ఉపాధ్యాయుడు శంకర్‌ను వీళ్ళిద్దరిని జిల్లా అధికారులు సస్పెండ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన ఎంఈఓలు మాట్లాడుతూ ఈ విచారణ నివేదికను డీఈవోకు సమర్పిస్తామని ఈ సంఘటనపై డిఇఓ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

26న కల్యాణకట్ట క్షురకుల ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల కల్యాణకట్టలో దశాబ్దకాలానికి పైగా పనిచేస్తున్న క్షురకులకు వేతనాలు పెంచకుండా టిటిడి యాజమాన్యం ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని శ్రీవారి కల్యాణకట్ట క్షురకుల యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. 24న కరపత్రాల ఆవిష్కరణ, 25న రౌండ్‌టేబుల్ సమావేశం, 26న టిటిడి పరిపాలనా భనం ముందు భారీ ధర్నా చేపడతామని వెల్లడించారు. శుక్రవారం యశోదానగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ 850 మంది పీస్‌రేట్ కార్మికులుగా పనిచేస్తున్న క్షురకులలో కేవలం 18 మందికి మాత్రమే వేతనాలు పెంచారన్నారు. ఈ 18 మంది లక్ష్మీ శ్రీనివాసా కార్పొరేషన్‌లో ఉండటమే కారణమన్నారు. మిగిలిన 800 మంది క్షురకులు తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని కోరుతూ కోర్టుకు వెళ్లిన కారణంగా వేతనాలు పెంచడం లేదని, ధార్మిక సంస్థ ఇలా నిర్ణయించడం ధర్మమేనా అని ప్రశ్నించారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పీస్‌రేట్ క్షురకులకు వేతనాలు పెంచుతామని, వందల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ప్రకటించి, కేవలం 18 మందికి మాత్రమే పెంచడంలో ఔచిత్యం ఏంటని ప్రశ్నించారు. గతంలో కెఒడి (కెప్ట్ ఆన్ డ్యూటీ) పేరిట వేధింపులకు పాల్పడి క్షురకులను తొలగించిందని, ఛైర్మన్ జోక్యంతో తొలగించిన వారిని పనిలోకి తీసుకున్నారని గుర్తుచేశారు. కెవొడి విధానాన్ని శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు శ్రీహరి, ప్రసాద్‌లను తప్పుడు ఆరోపణలతో తొలగించారన్నారు. క్షురకులకు బస్సుపాసులు నిలిపేశారన్నాడు. బ్రహ్మోత్సవ బహుమానం ఇవ్వడం లేదన్నాడు. కేశాల ద్వారా రూ.250 కోట్లు ఆర్జిస్తున్న టిటిడి క్షురకుల ఆరోగ్య పరిరక్షణ గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి క్షౌరవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.గంగులప్ప, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.శ్రీహరి, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

మెడకు ఉరితాళ్లతో వినూత్న నిరసన

ప్రజాశక్తి - క్యాంపస్

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒప్పంద సేవల వర్కర్లకు కనీస వేతనం పెంచాలని కోరుతూ అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో నడిరోడ్డులో మెడకు ఉరితాళ్లు బిగించుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. 'మా చావుతోనైనా జగన్మోహన్ రెడ్డికి కళ్ళు తెరిపించాలి.. మా సమస్య పరిష్కరించాలి' అని నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ జయ చంద్ర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి జి.నాగ వెంకటేష్, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కోశాధికారి వాణిశ్రీ, శ్రామిక మహిళా కన్వీనర్ ఆర్ లక్ష్మి మాట్లాడుతూ యూనివర్సిటీ యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు జీవో ఇచ్చినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యం అమలు జరపడం లేదన్నారు. టైం స్కేల్ వర్కర్లకు గుర్తించాలని కోరారు. యూనియన్ నాయకులు వరలక్ష్మి , చంద్రమ్మ సుబ్బు, ముని లక్ష్మి, రాధా ,గిరి రేవతి, నాగరాజు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులను ఆదుకుంటాం..!

ముగిసిన నారా భువనేశ్వరి పర్యటన

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్, యంత్రాంగం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' నాలుగు రోజుల పర్యటన శుక్రవారం ముగిసింది. కుప్పం, పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, చిత్తూరు, జీడీనెల్లూరు, సత్యవేడు నియోజకవర్గాల్లో 15 మంది కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఒక్కో కుటుంబానికి మూడు లక్షల చొప్పున చెక్కును అందజేశారు. టిడిపి శ్రేణులకు అండగా ఉంటామని భరనోసా ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం సత్యవేడు నియోజకవర్గంలో పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. శుక్రవారం ఉదయం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని దర్శించుకున్నారు. కార్వేటినగరంలో వేణుగోపాలస్వామి ఆర్చి దగ్గర నారా చంద్రబాబునాయుని ఆరడుగుల కటౌట్ దగ్గర ఆమెకు స్వాగతం పలికారు. ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. టిడిపి అధ్యక్షులు జగన్నాథం,రాజేంద్రరెడ్డి, దాసరి గణేష్ పాల్గొన్నారు. ఎస్ఆర్‌పురంలో గంగాధర నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్ స్వాగతం పలికారు. సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం వద్ద సిట్టింగ్ ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, పనబాక లక్ష్మి, భానుప్రకాష్, నాని, చిట్టిబాబునాయుడు పాల్గొన్నారు.

రేపు మండల మీట్

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండల సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 25న ఆదివారం 10గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవ్వాలని కోరారు.

ఆదర్శ మండలంగా తీర్చుదిద్దుదాం: ఎంపీపీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చుదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ అమరావతి అన్నారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది సహకరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు దత్తురెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత

ప్రజాశక్తి-సోమల: మండలంలోని కందూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు అల్పాహారం అందజేశారు. పాఠశాలలోని సుమారు 80మంది విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని శుక్రవారం పంపిణీ చేశారు. ప్రత్యేక తరగతుల దృష్ట్యా విద్యార్థులకు ఈ ఆహారాన్ని అందిస్తున్న ఆ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

విగ్రహ ఏర్పాటుకు నగదు సాయం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు జగదీశ్వర్‌రెడ్డి నగదు సాయం అందజేశారు. మండలంలోని జంబువారిపల్లి దళితవాడకు చెందిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు విగ్రహ ఏర్పాటుకు సన్నద్ధమైయ్యారు. వారికి శుక్రవారం రూ.50వేల నగదును జగదీశ్వర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయన కృతఘ్నుతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు ఆర్టీసీ బాబు, చిన్న, కన్నయ్య, సోమరాజులు, పంచాయతీ కన్వీనర్ శోభ, రవి, ప్రసాద్, అజిత్, చంటి, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని ఎగువకన్నికపురం అటవీ ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ మరకతవల్లి సమేత శ్రీ సిద్ధేశ్వం స్వామి ఆలయంలో అనాధిగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏట అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. శుక్రవారం ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ప్రతాప్ స్వామీజీ ఆవిష్కరించారు. మార్చి 7 నుంచి 9వ తేదీ వరకు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గణపతిరెడ్డి, దయాకర్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మురళి

ప్రజాశక్తి-సోమల: ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మాటూరి మురళిని నియమిస్తూ శుక్రవారం ఆ సంఘం కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. శుక్రవారం తిరుపతిలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ సమావేశం జరిగింది. అందులో మురళిని సహాయ కార్యదర్శిగా ప్రకటించారు. కాగా ఆయనను పలువురు అభినందించారు.

భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు: ఎంఈవో

ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని ఎంఈవో శివరత్నమ్మ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నంజంపేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచించారు.

పెద్దపంజాణి: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీపీ రెడ్డెప్ప తనిఖీలు చేపట్టారు. మధ్యాహ్న భోజన వడ్డింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని వంటమ్మలకు సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం కేశవ, నాయకులు బాగారెడ్డి, ఎంఈవో గోపాల్‌రెడ్డి ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-నగరి: హెచ్‌ఐవీ-ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని స్టెప్స్ నగరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జంగం నాగరాజు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. శుక్రవారం నగరి మార్కెట్ యార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్. ఆరుమగం, యం.ఇ. కలైవని, సిబ్బంది ఓ.ఆర్.డబ్ల్యు ఇందుమతి, కీర్తిసాము, అశ్విని, గుణసుందరి, సీలారాని పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అన్యాయం: భాస్కర్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కాంగ్రెస్ పార్టీ నేతలు తలపెట్టిన "చలో సెక్రటేరియట్"ను గురువారం పోలీసులు అడ్డుకొని అక్రమ అరెస్టులు చేయడం సహేతుకంగా లేదని కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ ఛీఫ్ షర్మిల, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు తదితరులను అడ్డుకోవడాన్ని ఆయన ఖండించారు. నిరుద్యోగులను అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

'బ్యాంకు సేవలపై అవగాహన ఉండాలి'

ప్రజాశక్తి-సోమల: బ్యాంకు సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్టేట్ బ్యాంకు మేనేజరు బాలాజీ తెలిపారు. శుక్రవారం మండలంలోని నంజంపేట బస్టాండు కూడలిలో కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. నాబార్డ్ సౌజన్యంతో కార్యక్రమాన్ని చేపట్టారు. బ్యాంకు ఆర్థిక లావాదేవీలు, రుణాలు, పొదుపు వంటి సేవలకు సంబంధించి వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కమలావుద్దీన్, ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాకారులు మహేష్, రాఘవేంద్ర, అశోక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం: సర్పంచ్

ప్రజాశక్తి-కార్వేటినగరం: పేదలందరి ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ మంగమ్మ అన్నారు. శుక్రవారం మండలంలో సీడీ కండ్రిగ సచివాలయం ఆవరణంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గోపి, గోవిందమ్మ, కుప్పారెడ్డి, లక్ష్మీపతిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజారాం, గోవిందస్వామి పాల్గొన్నారు.

బాబు కోసం మసీదులో ప్రార్థనలు

ప్రజాశక్తి-శాంతిపురం: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ శుక్రవారం రాళ్లబుదుగూరు మసీదులో ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నాయకులు సురేష్‌బాబు, జాకీర్, మని, బసవరాజు, కుమార్, వాజీద్, ఫారూక్, జయరాజ్, రామప్ప, కలీమ్ పాల్గొన్నారు.

వైసిపికి బిసిలపై చిత్తశుద్ధి లేదు: గోపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వెనుకబడిన తరగతుల ప్రజలు అంటే చిత్తశుద్ధి లేదని తిరుపతి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యార్లపల్లి గోపి అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో వైసిపి అరాచక పాలన వల్ల పలు సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు ప్రత్యక్ష పరోక్ష నరకాలను చూస్తున్నారన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం కుర్చీలు కూడా ఇవ్వలేదని, ఇక నిధుల సంగతి చెప్పనక్కర్లేదన్నారు. బీసీ నాయకుడు జంగా కృష్ణమూర్తి ముఖ్యమంత్రిని కలిసి తన గోడు చెప్పుకోవడానికి ప్రయత్నించగా ఆరు నెలలు గడిచినా కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు.

విద్యుత్ బిల్లుల తగ్గింపుపై మరమగ్గ కార్మికుల ఆనందోత్సాహం

- టపాకాయలు పేల్చి సంబరాలు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: మరమగ్గాలకు విద్యుత్ బిల్లులు తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.31 మరమగ్గ నిర్వాహకుల్లో ఎనలేని ఆనందాన్ని నింపింది. నగరి సభలో జగనన్న ఇచ్చిన హామీ జీవో రూపంలో వచ్చి నెరవేరడంతో వారి ఆనందోత్సాహం మిన్నంటింది. శుక్రవారం బస్టాండు ప్రాంగణంలో టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకొని పండగచేసుకున్నారు. ఈ సందర్భంగా మరమగ్గ నేత సామాజికవర్గానికి చెందిన మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేలఘం మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పోతూపోతూ తమ మరమగ్గాలకు సంబంధిత కేటగిరిని మార్చేసి వెళ్లిందన్నారు. అది అన్ని ప్రక్రియలు పూర్తిచేసుకొని ప్రస్తుత పాలనలో అమలులోకి రావడంతో అనూహ్యంగా విద్యుత్ భారం మరమగ్గనేత సామాజికవర్గం వారిపై పడింది. ఒక్కసారిగా పెరిగిన విద్యుత్ బిల్లులు ఆందోళనకు గురిచేయగా అందరూ మంత్రి ఆర్కేరోజాకు, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణికి సమస్యను చెప్పుకోవడం జరిగిందన్నారు. అయితే మా సామాజికవర్గానికి చెందిన ఆడపడుచుగా ఆమె ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపారని నగరిలో జగనన్న విద్యాదీవెన లాంఛనంగా ప్రారంభించేందుకు నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారన్నారు. ఈ విషయాన్ని పరిశీలించిన సీఎం ఆ సభలోనే ఎలక్ట్రిసిటీ డ్యూటీ భారంలేకుండా చూస్తానని హామీఇచ్చారన్నారు. మాటపై నిలబడే జగనన్న రూపాయి ఉన్న ఎలక్ట్రిసిటీ డ్యూటీని 6పైసలుగా మార్చి జీవోను విడుదల చేసి చెప్పారంటే... చేస్తారంతే అని నిరూపించుకున్నారన్నారు. ఇంతకన్నా మరమగ్గ కార్మికులకు మంచిచేసే నాయకుడు మరొకరు ఉండరన్నారు. కార్యక్రమంలో మరమగ్గ సామాజికవర్గ నేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేత కార్మికులకు మళ్లీ కుచ్చు టోపీ: పెరుమాళ్

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: విద్యుత్ చార్జీలలో వచ్చే ప్రూఫ్ చార్జీలను తగ్గించి నేత కార్మికులకు మేలు చేశామని మళ్లీ మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం నేత కార్మికులను మోసం చేసిందని సిఐటియు కార్మిక సంఘం అనుబంధ మరమగ్గ కార్మికుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ వాపోయారు. 2019 ఎన్నికల సమయంలో ప్రచార నిమిత్తం నగరి నియోజకవర్గానికి విచ్చేసిన అప్పటి ప్రతిపక్ష నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమిళనాడు తరహాలోనే నేత కార్మికులకు 500యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని వాగ్దానం ఇచ్చారని, అప్పటి స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి రోజా సైతం ప్రచారంలో తయారు చేసుకున్న మేనిఫెస్టోలో ఈ విషయాన్ని పొందుపరిచి ప్రతి ఇంటికి పంచారని గుర్తు చేశారు. అయితే ఎన్నికల తర్వాత సీఎం, మంత్రి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి నేత కార్మికుల మీద ట్రూఅప్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జీలు, కెపాసిటర్ చార్జీలు అంటూ దాదాపు 7రకాల చార్జీలను అదనపు భారంగా మోపారని, అది చాలదన్నట్లుగా స్లాబ్ కూడా మార్చేసి రూ.1500 వచ్చే కరెంటు బిల్లును దాదాపు రూ.4500 నుంచి 6000లకు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వమని, తద్వారా నేత కార్మికులు చితికిపోయి వలస కార్మికులుగా మారి పక్క రాష్ట్రాల్లో లిఫ్ట్ ఆపరేటర్లుగాను, సెక్యూరిటీ గార్డెలుగా, హొటల్లో క్లీనర్లుగా గాను, భవన నిర్మాణ కార్మికులు గాను పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇంతటి దుస్థితికి వైసీపీ ప్రభుత్వమే కారణమని చెప్పారు.

హోంగార్డు దర్బార్‌ను పరిశీలించిన కమాండెంట్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:
చిత్తూరులో నిర్వహించిన హోంగార్డు దర్బార్‌ను శుక్రవారం కామాండంట్ ఎం.మహేష్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్సిస్ బ్యాంకు వారి ప్రయోజనాల గురించి, వైఎస్సార్ బీమా స్కీం, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మెడికల్ క్యాంపు నిర్వహణలో అందరు భాగస్వాములై పాల్గొనాలని సూచించారు. చిత్తూరు జిల్లాలో శాంతి భద్రతల కోసం 661మంది హోంగార్డులు విధులను నిర్వహిస్తున్నాట్లు. వీరితో పాటు 227హోంగార్డులు వివిధ విభాగాల నందు డెప్యుటేషన్ మీద పని చేస్తున్నారని తెలుపుతూ హోంగార్డు పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. హోంగార్డులు రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి, వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఇదే విధంగా హోంగార్డులు తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి జిల్లా పోలీసుశాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు. దర్బార్ అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూంగార్డ్స్‌కు ప్రశంసా పత్రాలు కమాండెంట్ అందించారు.

సూచనలు చేస్తున్న కమాండెంట్ మహేష్‌కుమార్

కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి: సీపీఐ

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్:
నగరిలో పనిచెస్తున్న మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల జీతాలు ఇప్పించాలని, కార్మికులకు ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరుతూ నగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు ఐదు నెలల జీతాలు ఇవ్వకపోతే వాళ్ళ కుటుంబాలు ఏ విధంగా తిని బతకాలని, అధికారులు జవాబు చెప్పాలని కోరారు. ఇప్పటికైనా పెండింగ్ జీతం వెంటనే చెల్లించే కార్మికు కుటుంబాలు ఆదుకోవాలని ఏఐటీయుసీగా డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించకపోతే మార్చి ఒకటో తారీకు నుంచి పూర్తిస్థాయిలో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. శానిటేషన్ వర్కర్లు ఖాళీగా ఉన్న పోస్టులో కరోనాకాలంలో చేసిన పదిమంది కార్మికులలో వారినే పనిలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాకాకుండా రాజకీయ ఒత్తిడితో వాళ్లకు అనుకూలమైన వాళ్ళని పనిలో పెడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కోదండయ్య, వేలన్, విజయ్‌కుమార్, మురళి, శేఖర్, సతీష్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం ప్రభుత్వ ఉద్యోగికా..

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: విద్యుత్‌శాఖ ఉద్యోగికి ఇందిరమ్మ కాలనీలో ఇంటి స్థలం ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న విఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని వావిల్ తోట పంచాయతీ పెరుమాళ్‌పల్లి గ్రామానికి చెందిన రఘు, శేఖర్ అన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు గతంలో 5 సెంట్ల ఇంటి స్థలం ఇచ్చారని, అయితే క్షేత్ర స్థాయిలో 3సేంట్ల భూమి మాత్రమే ఉందన్నారు. ఈ భూమిని విద్యుత్‌శాఖలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న మహేంద్ర, ఆతని సోదరుడు నరేష్ అనే వ్యక్తికి పట్టా ఇచ్చేందుకు అధికారులూ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. తమ అనుభవంలో ఉన్న భూమిని ఆక్రమించి దారి సౌకర్యం లేకుండా చేశారని వాపోయారు. వీఆర్వో సత్యనాథ్ వారికే అండగా ఉన్నారని, స్పందనలో ఫిర్యాదు చేసినా న్యాయం దక్కలేదన్నారు. నువ్వు జెసికి, ఎస్పీకి ఫిర్యాదు చేసినా నన్ను ఏమీ చేయలేరని వీఆర్వో తమను బెదిరిస్తున్నారని, అసభ్యంగా మాట్లాడుతున్నారని అవేదన చెందారు. ఉన్నత అధికారులూ స్పందించి మాకు న్యాయం చేయాలని విన్నవించారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గ్రామాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. మరొకొన్ని పనులకు సంబంధించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణమూర్తి, రెడెమ్మ, రెడ్డెప్ప, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రామమందిరం సందర్శన

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి:
మండలంలోని ఎం.కొత్తూరు పంచాయతీ లోని రామసముద్రం గ్రామ రామమందిరాన్ని శుక్రవారం జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు సందర్శించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

దళితుల సాగు భూమికి పట్టాలు ఇవ్వాలి: సిపిఎం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కుక్కంబాకం రెవెన్యూ సర్వే నంబర్ 81లో 82 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ భూమిలో దళితులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు, సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్ధన్ డిమాండు చేశారు. కుక్కంబాకం దళితుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను సిపిఎం నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 81లో 82. 80 ఎకరాల ప్రభుత్వ భూమిలో స్థానికేతరులు కొందరు అక్రమంగా వెబ్‌లాండ్‌లో నమోదు చేసుకున్నారని, దీన్ని అడ్డం పెట్టుకొని అగ్రకులస్తులు, స్థానికేతరులు, అధికార పార్టీ నాయకులు దళితులపై దౌర్జన్యం చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి వెబ్‌లాండులో నమోదైన పేర్లను తొలగించి, నమోదు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని సాగులో ఉన్న దళితులకు పట్టాలు ఇవ్వాలని జనార్ధన్ డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఎర్రజెండాలు నాటి దళితులకు పంచుతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నియోజక వర్గ నాయకులు రమేష్ , నాగలాపురం నాగరాజు, మండల నాయకులు నలుగురి రమణయ్య, ధనంజయలు, యువజన సంఘం నాయకులు మురళి, గ్రామస్తులు జెకె రమణయ్య, దళితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దళితుల భూములను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

క్రైం కార్నర్

ప్రైవేట్ లెక్చరర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-వెదురుకుప్పం:
తిరుపతి-చంద్రగిరి రైల్వే మార్గంలో ఓ ప్రైవేటు లెక్చరర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. వెదురుకుప్పం మండలం పాతగు ంట పంచాయతీ బలిజపల్లికి చెందిన సంతోష్‌శ్రీరాం బైరాగి పట్టెడలో నివాసం ఉంటున్నాడు. అక్కడే ఓ ప్రైవేటు కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థికలావాదేవీల కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని బంధువులు తెలిపారు. కాగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన పాకాల రైల్వే పోలీసులు మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలను వెల్లడిస్తూ.. చిత్తూరు-పలమనేరు రహదారిలో ఇరువారం బ్రిడ్జి సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టామన్నారు. అనుమానాస్పందంగా వస్తున్న స్కూటీని అదుపులోకి తీసుకొనే ప్రయత్నం అందులోని ఇద్దరు పరారైనట్లు వివరించారు. కాగా స్కూటీ నడుపుతున్న అన్సర్‌పై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు చెప్పారు. సుమారు రూ.1.50లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురుని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పట్టణ శివారు ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలపై అందిన సమాచారంతో నిఘా ఉంచామన్నారు. నీమ్స్ గార్డెన్ వద్ద దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అనుమానితులు చంద్రు, దిలీప్, రామకృష్ణలను అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు ఒప్పుకొన్నట్లు తెలిపారు. విశాఖపట్టణంలో కొనుగోలు చేసి చిత్తూరులో గుట్టు చప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుంచి 6కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు వివరించారు.

కుక్కల దాడిలో జింక మృతి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:
అడవిలోంచి దారి తప్పి గ్రామ సరిహద్దు లోకి వచ్చిన జింకపై కుక్కలు దాడి చంపేశాయి. మండలం లోని లక్కనపల్లి పంచాయతీలోని గడ్డఇండ్లు సమీపంలోని కృష్ణారెడ్డి కోళ్ల ఫారం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. జింకపై కుక్కలు దాడి చేస్తుండగా గుర్తించిన స్థానికులు శుక్రవారం ఉదయం జింకను కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని అక్కడివారు తెలిపారు. దీంతో జింక మృతి చెందిన సమాచారాన్ని అటవీ అధికారులు తెలియజేశారు. డీఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, కోలమాసనపల్లి బీట్ ఆఫీసర్ పరమేష్, తోట కనుమ ఎఫ్‌బీవో చరణ్‌కుమార్ ఆధ్వర్యం లో జింకకు వెటర్నరీ డాక్టర్ వెంకటసాయి పోస్టుమార్టం నిర్వహించారు. అధికారులు జింకను కాల్చివేశారు.

స్కూల్ బస్సు కిందపడి చిన్నారి మృతి

ప్రజాశక్తి-ఐరాల:
ఓ పాఠశాల బస్సు కింద పడి చిన్నారి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని ఎగువ గూబలవారిపల్లి వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గూబలవారిపల్లికి చెందిన శ్రీహరి, లక్ష్మీ దంపతుల చిన్నారి సాత్విక(3) శుక్రవారం తన అక్క బస్సు ఎక్కే హడావుడిలో చిన్నారి బస్సుకిందికి వెళ్లిపోయింది. ఎవ్వరూ చిన్నారిని గుర్తించకపోవడంతో బాలికపై బస్సు కింద పడిపోయింది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాణిపాకానికి వస్తూ మృత్యువడిలోకి..

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:
ఆగి ఉన్న బస్సును ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన శుక్రవారం పూతలపట్టు మండలం కొత్తకోట ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో చోటుచేసుకుంది. పూతలపట్టు పోలీసుల వివరాల మేరకు.. తిరుపతిలోని ఓ ప్రయివేటు డిగ్రీ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులు పుతిన్, అదే కళాశాలకు చెందిన యువత ఇద్దరు శుక్రవారం తిరుపతి నుండి ద్విచక్రవాహనంలో చిత్తూరు సమీపంలో కాణిపాకానికి వెళ్ళుతున్న సమయంలో పూతలపట్టు మండలం కొత్తకోట వద్ద ఆగి ఉన్న ఎపిఎస్ ఆర్టిసి బస్సును అతివేగంగా ఢీకొనడంతో ద్విచక్రవానంలో ప్రయాణం చేస్తున్న యువతి సంఘటన స్థానంలో అక్కడిక్కడే మృతి చెందగా కొన ఊపిరితో ఉన్న పుతిన్‌ను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరంచారు. చికిత్స పొందుతూ పుతిన్‌కూడా మృతి చెందిన్నట్లు పూతలపట్టు సిఐ సుదర్శన్ తెలిపారు. ఈ మేరకు పూతలపట్టు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాయా లేదు.. మర్మం లేదు..అంతా ఇంద్రజాలం!

- మూఢనమ్మకాల నుండి చైతన్యం తెస్తున్న ఎమ్ఎస్‌రెడ్డి ప్రదర్శనలు
- ప్రఖ్యాత మెజీషియన్ పిసి సర్కార్ చేతుల మీదుగా ప్రశంస
- ప్రపంచ మ్యాజిక్ దినోత్సవం సందర్భంగా

ప్రజాశక్తి-సూళ్లూరుపేట:
గ్రామీణ ప్రాంతాల్లో ముసురుకున్న మూఢనమ్మకాల భరతం పట్టే విధంగా మారుమూల గ్రామాల్లో సైతం మెజీషియన్స్ ప్రదర్శనలివ్వడం, ఆధునిక విజ్ఞాన ప్రపంచ ప్రారంభానికి శుభ సూచకమని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం పట్టణాలకు, మహానగరాలకు పరిమితమైన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రస్తుతం గ్రామాల్లో సైతం ప్రదర్శనలివ్వడంతో సత్ఫలితాలిస్తోంది. ఏవో నాలుగు మాటలు ఉచ్చరించి చేతిలో విభూదిని తెప్పించి దైవసంభూతులుగా తమకు తామే ప్రకటించుకుని అమాయక ప్రజలను మోసం చేస్తున్న దొంగస్వాములకు ఇంద్రజాలికుల ప్రదర్శనలు విరుగుడు మంత్రాలు అవుతున్నాయి. దొంగ స్వాములు ప్రదర్శించే మంత్రాలన్నీ జిమ్మిక్కులు మాత్రమేనని గుట్టు విప్పి చెప్పే వీరి మాటలను తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన మెజీషియన్ ఎంఎస్‌రెడ్డి తమ మ్యాజిక్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యేలా ప్రదర్శిస్తున్నారు. మాయలు, మంత్రాలు లేవని ట్రిక్కులు మాత్రమేనని ఆయన చెబుతున్నారు. అరచేతిలో అద్భుతాలు చూపించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. మూఢనమ్మకాలను పారదోలి ఉత్తమ మెజీషియన్‌గా పేరు సంపాదించుకున్నారు. ఇంద్రజాల మాయలోడని పిలువబడే సూళ్లూరుపేటకు చెందిన ఎంఎస్‌రెడ్డి ఇంద్రజాల తపనతోనే పయనిస్తున్నాడు. గాలి నుంచి విభూది సృష్టించడం, మంటలు నుండి పావురాళ్లు తీయడం, ఖాళీ బాక్సులో అమ్మాయిని మాయం చేయడం, ఏ ఆధారం లేకుండా గాల్లో మనిషిని పడుకోబెట్టడం, కొబ్బరికాయ నుంచి నీరుకు బదులు నెయ్యి తెప్పించడం, మూడు అడుగుల బారు కత్తిని కడుపులో గుచ్చుకోవడం, ఖాళీ చేతి గుడ్డల నుండి పావురాని సృష్టించడం, తల మీద మంట పెట్టి టీ కాయడం ఖాళీ పేపరునుంచి కూల్ డ్రింక్ బాటిల్ బయటకు తీయడం వంటి చిత్ర విచిత్రాలతో పాటు ప్రజల్లో నెలకొన్న మూఢ నమ్మకాలను తన మ్యాజిక్ ద్వారా చైతన్యవంతులు చేస్తున్నారు. సూళ్లూరుపేటలోనే కాకుండా రాష్ట్రంలో 1500కు పైగా ప్రదర్శనలు ఇచ్చి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొటిజేటి రోశయ్య, నారాచంద్రబాబు నాయుడు, ప్రముఖులు కవి రచయిత డాక్టర్ సి నారాయణరెడ్డి, డాక్టర్ సమరం, వడ్డే శోభనాదీశ్వరరావు, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సినీ నటులు అక్కినేని నాగేశ్వరరావు, నటుడు రాజేంద్రప్రసాద్, మంగళంపల్లి బాలమురళీకృష్ణలతో పాటు పలు ఇతర దేశస్తుల ప్రశంసలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జాతీయ పురస్కారాన్ని రెండు సార్లు అందుకున్న ఏకైక మెజీషియన్ ఎమ్మెస్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ లోనే కాకుండా అటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణలలో కూడా అనేక సన్మాన సత్కారాలు పొందారు. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిలో జన్మించి, 30 సంవత్సరాలుగా సూళ్లూరుపేటలో నివాసం ఉంటున్నాడు ఎంఎస్‌రెడ్డి 25 సంవత్సరాలుగా మ్యాజిక్ ప్రదర్శనలు ఇస్తున్నాడు. బివి పట్టాభిరామన్ ఏకలవ్య శిష్యుడిగా మ్యాజిక్ ట్రిక్కులు నేర్చుకున్నప్పటికీ ఇందులో మరింత పరిణతి చెందడానికి ఇక్కడ షార్ నుంచి మరో మెజీషియన్ సిఎం వేలు, రమణయ్య, వద్ద కొంతకాలం శిష్యరికం చేసి ఎన్నో మెళుకువలు నేర్చుకున్నాడు. తెలంగాణ మెజీషియన్లు చొక్కాపి వెంకటరమణ, రఘుబాబు,ప్రదీప్ రంగ్ రేజ్, మెజీషియన్ ఆలీ,మర్రి రమేష్, క్రాంతి కర్,బోస్,బి.ఎస్.ఎస్. కుమార్, మెజీషియన్ల మ్యాజిక్ మెలుకువలతో ఎంతో మ్యాజిక్ విద్యను నేర్చుకున్నానని తెలిపారు. తనకు ప్రముఖ ఇంద్రజాలకులు డాక్టర్ వి పట్టాభి రామ్, పిసిసర్కార్ జూనియర్, జాదూగర్ ఆనంద్, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్ రెడ్డి, ప్రముఖ తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు రమణాచారి చేతుల మీదుగా అవార్డులు, రివార్డులు, సన్మానాలు, సత్కారాలు పొందారు. ఢిల్లీ తెలుగు అకాడమీ వారిచే నేషనల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారం, మద్రాస్ తెలుగు అకాడమీచే సమైక్య భారతి గౌరవ సత్కార్ ఉగాది పురస్కారం, హైదరాబాద్ వారిచే వెన్నెల పురస్కారం, విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బెస్ట్ మెజీషియన్ అవార్డు, రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ వారిచే క్రియేటివ్ మెజీషియన్ అవార్డు,మ్యాజిక్ తో పాటు రోటరీ క్లబ్ సభ్యునిగా ఎంతోమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించిన ఘనత ఎమ్మెస్‌రెడ్డిది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పక్షుల పండగలో అక్కడికి విచ్చేసిన సినీ తారలు, సాంస్కృతిక కార్యక్రమాలను ముందుండి నడిపించే విషయంలో ప్రముఖ పాత్ర వహించేవాడు. మెగాస్టార్ చిరంజీవి చేతులు మీదగా రక్తదాన అవగాహన పుస్తకాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తన మ్యాజిక్ ద్వారా ప్రదర్శించేవారన్నారు.